


[షికారుగా మ్యూజియంకుపోయిన నాకు ఆ దరిద్రుని నోటుబుక్కు దొరికింది. నాకు ఆ ఆఖరివాక్యం ఏమిటో అర్థంకాలా. కానీ, ఆ అభాగ్యజీవుల జీవిత చరిత్రల్ని—, జమీందార్ల కర్కశపాషాణ హృదయాల్ని—, విప్పిచెప్పిన ఆ నోటుబుక్కును, నా దగ్గర దాచుకోవడంకంటే, "కథాంజలి"కి అందించడానికి ప్రయత్నించా...యిప్పటికి ఆ దరిద్రుని కోరికను కొంతవరకూ మన్నించగలిగేనేమో అని అనుకొంటూ, ఇక చదవండి]

●

అదే నాకు చాలా ఆశ్చర్యం. ఇంత నిర్భాగ్య స్త్రీమూర్తినిఒక్కసారి పైనుండి వరకూ నా జీవితంలో మరపురాని, మరవని క్రిందవరకూ తిలకించా. నాలో అంతవరకూ ఆ విషాద మిలితపూరితమైన ఆ సంఘటన, దాగియున్న దుఃఖజ్వాల పెల్లుబికింది. సం దుఃఖజనితమైన నా జీవితచరిత్రలో సువర్ణా తత ధారాపాతంగా, నా నేత్రద్వయాన్నుండి క్షరాలతో లిఖించబడి వున్నాయ్, యీ కన్నీటి బిందువులు క్రిందపడి దుమ్ములో నాటివరకూ. అప్పటికే ప్రొద్దుపోయిందని, కలసిపోతున్నాయ్. దిక్కులేక, నిలవ నీడ గబగబ యజమాని యింటిదారిపెట్టి పోతు లేక రోడ్డుప్రక్కగా దుమ్ములో పడి, తన న్నా ధైర్యము తీగిపోయిన నా గుండెకు దీనావస్థను—, తన ముద్దు బిడ్డడకు ధైర్యాన్ని కలుగజేసి, దారిలో...ఎంతో శుష్కించిన తన శరీరంనుండి పాలు రాక దీనావస్థలో బక్కచిక్కిన శరీరంతో, చిరిగి మనబడి గిలగిల తన్నుకొనే తన బాబు మురికిపోయిన బట్టతో, చంకలోబజార్లలో డకు— విన్నవించుకొంటుందో అన్నట్లు, అమ్మే జపానువారి బొమ్మలా అతుక్కు రక్తం లేక నల్లబడిన తన పెదవులతో పోయిన తన ముద్దుల కుమారుడు, చేతిలో ముద్దాడుతూ వుంది. ఆ దృశ్యాన్ని జూచి నగం విరిగిపోయిన భిక్షాపాత్ర,... నన్నూ, నేను ఆనందంతో విచారించాను. దగ్గరగా నా చూపుల్ని ఆ వైపుకు యిట్టే ఆకర్షిం వెళ్లాను. మూతలు పడుతున్న తన కళ్ళను చాయి. ఒక్కనిముషం ఆగి, ఆ నిరుపేద ఎంతో ప్రయాసతో విప్పి, నన్ను జూచి,

చీపురువుల్లలా వున్న తన రెండు చేతుల్ని జోడించి, నమస్కరిస్తూ యిలా అంది, మిక్కుటమైన ఆయాసంతో "అయ్యా! ధర్మ ప్రభువులు! నేను యీ ప్రపంచాన్ని వీడి పోతున్నా. కానీ....." ఆమె ఆగి పోయింది. నేను కంగారుపడ్డా. అయ్యో! ఆమె అంత్య సందేశాన్ని వినలేని నేను ఎంత దురదృష్టవంతుణ్ణి! అని అనుకుంటూ ఆమెకు చేరువలో కూర్చొని, ఉపచర్య చేస్తూవున్నా. ఆమె ఎవరై తే మనకెందుకు! యీ సువిశాల ప్రపంచంలో ఓ దిక్కూలేని బతుకు అని మాత్రం తెలుసుకో గలిగా. స్వార్థంతో నిండిన యీ ధనికవర్గమంతా, సుఖభోగాలతో అంతఃపురాలలో మత్తెక్కి నిద్రపోయేకంటే, యీ దరిద్ర జీవుల నిరుపేద నికృష్ట జీవితాల్ని, తన జీవితంలో ఏ ఒక్కసారైనా చూచి, సహాయం చెయ్యక పోయినా, సానుభూతైనా చూపించుదా మని తలంపే వుండదు, కాబోలు! ఆ ... ఎందుకుంటుంది? అసలు, యీ ప్రజని యిలా నిరుపేదల్ని చేసినది ఎవరు? నా ఉపచర్యలతో మేల్కొంచిన ఆమె అంది; "నా ఆఖరి కోరిక నెరవేర లేదనే చింత తప్ప మరేదీ లేదు నాకు. దరిద్రురాలైన నా కడుపున పుట్టిన యీ దురదృష్టవంతున్ని నా తదుపరి....." అని అంటూ ఆయా సంతో ఆగిపోయింది. నేను గ్రహించా ఆమె ఉద్దేశ్యాన్ని. వెంటనే అన్నా. "తల్లీ, భయం లేదు. ఆ పేదల కష్టాల్ని పేదలే గ్రహించాలి. కానీ, కరుడుగట్టిన పాషాణ హృదయులైన ధనవంతులు ఎన్నటికీ గ్రహించరు, గ్రహించలేరు కూడా. అని ఉద్వేగంతో యింకా ఏదో అంటూవున్నా. నా మాటలకు అడ్డువచ్చిందా దయాస్వరూప వాణి. "తప్పు నాయనా తప్పు. వాళ్లూ మానవులే. కానీ వారు కేవలం మానవుల మని మరచిపోతున్నారు. వారికి విజ్ఞానం కలుగజేయాలి. త్యాగులనుజేయాలి." అని ఆమె అంత దీనావస్థలో, విరోధుల్నికూడా సమభావంతో చూచిన ఆ దయామయు రాలి జీవిత గాథని విందామని తలంపు మొలకెత్తింది. అడిగా. ఇలా చెప్ప ప్రారంభించింది. "పూర్వం ప్రకాష్‌పురంలో మాకు చిన్న జమీను వుండేది. కానీ, కాల క్రమేణా దానిని అన్యాయంగా తన జమీలో కలుపుకున్నాడు ప్రకాష్‌పుర జమీందార్, లక్షల్ని కోట్లు చేద్దామనే వుద్దేశ్యంతో. న్యాయాన్ని చెప్పటకు జంకే ఆ రోజుల్లో మాకు జయ మెలా వస్తుంది? ... యీ బెంగతో మా వారు మంచమెక్కారు. తిండికే కష్టమయ్యే మాకు, ఆయన మందుకు డబ్బు ఎలా వస్తుంది? ... ఆఖరికి తనప్రాణాల్ని అనంతవాయువుల్లో లీనంజేసి పోయారు, స్వార్థపరుల నిట్టూర్పులచే గాలి మలినంగాని చోటుకు. సంతోషంతో దరిద్రదేవత చిరునవ్వు నవ్వింది. చేతికి

భిక్షాపాత్రను అందించింది. బయలుదేరా ఎక్కడికో నాకే తెలియక ..... యిప్పటికే మూడుదినములనుండి తిండి లేక బలహీనతతో కూలబడిపోయా ... యిదీ నా కథ, నే నెలా పోయినా విచారించను గాని, నా ముద్దుల మూట, నా బంగారు తండ్రి ఏమైపోతాడా అని చింత తప్ప నాకు వేరు ఏమీ లేదు.....యింతవరకూ నా కథనంతటినీ శ్రద్ధతో ఆలకించిన మీకు నా ధన్యవాదాలు''—అని ఆమె దీర్ఘంగా, దీనంగా, బలహీనతతో, ప్రయాసకువోర్చి, చెప్పిన ఆమె ఆత్మకథను నా నోటుబుక్కులో యిరికించా. ఎప్పటికైనా, ఏ దయామయుడైన, నా దరిద్ర జీవితానికి తోడు యీ దరిద్ర అభాగిని జీవితానికూడా చూడక పోతాడా? అని.

అని అంతవరకూ చదివిన ఆ డైరీని బల్ల మీద పెట్టి కాస్సేపు కళ్ళు మూశాను. మధ్యలో ఆపడానికి నా మనస్సు సహించ లేదు. మరల విప్పి చదవ ఆరంభించా.

తన అంత్యదశలలో ఆనందంతో నాకిచ్చిన ఆమె బిడ్డను, ఆమె ఆజ్ఞక్రింద పాటించి స్వీకరించా. అమరజీవి అయినఆమె మనస్సు శాంతించేటట్లు ఆమె బిడ్డను పెంచి పెద్ద జేస్తున్నా. నాకు ఆడదిక్కు లేకపోవటం చేత ఆ బిడ్డకు అన్నీ నేనే చూచుకోవలసి వచ్చింది. కానీ, అందరి జీవితంలా కాదు నా జీవితం. నలుబది కోట్ల భారతీయులకు స్వాతంత్ర్యం వచ్చిందని ప్రకటించినా, బానిస జీవినైన నాకుమాత్రంబానిసగ్వామే. మా ప్రకాష్‌పుర జమీందారుకు మాత్రం యథావిధిగా సేవ చెయ్యడం తప్ప లేదు. యింతవరకూ నా కథ చెప్పలేదు కదూ!

నా తల్లితండ్రులు యీ దరిద్రదేశంలో ననొక్క దరిద్రున్ని జేసి పారవేసి తమ దారిన తాము పోయారు. అప్పటినుంచి యిప్పటివరకూ నేను యీ జమీందారుకు ఎత్తి చాకిరీలు చేస్తూ నా జీవితాన్ని బానిస సంకెళ్ళలో దూర్చి పడివున్నా. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. నాకు మాత్రం రాలేదు అని మరల చెప్పుతున్నా. బిడ్డ సంరక్షణార్థం, యజమానికి యూడిగం చెయ్యటం ఆలశ్యమవుతూంది. అదీ గాక నా శరీరంలో బలంకూడా హరించింది. కండ లన్నింటిని క్షీణింపజేసిన ఆ జమీందారుకు యిక నావల్ల ఉపయోగం ఏమిటి? గ్రహించాడు కాబోలు! బయటకునెట్టాడు, అధికార గర్వంతో .....బయలుదేరా, బాధాజీవుల ఆర్తనాదాలొకానికి, ధనవంతుల స్వైరవిహారం లేని చోటకు—కంట్రాక్టర్లు కూలీల హస్తిపంజరాల్ని పీల్చి పిండి నెత్తిటిబొట్లు రాల్చని చోటకు—సర్వసమాన్విత మానవ స్వభావపుంజమైన చోటుకు—బయలుదేరా...కానీ నా అఖరి కోరిక, నా యీ నోటుబుక్కు ఏ మహనీయుడైనా చూచుట తటస్థించినట్లయితే; దీనిని సార్థకం చేస్తారని తలుస్తాను.